అతుల్ కుమార్ అంజాన్ సేవలు చిరస్మరణీయం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు

అతుల్ కుమార్ అంజాన్ (ఫైల్‌ఫోటో)

విశాలాంధ్ర-విజయనగరం : సిపిఐ జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజాన్(70) మృతికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వర రావు సంతాపం తెలియజేశారు. లక్నో యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ (LUSU)తో ఆయన తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారనీ, 1977లో తొలిసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని చెప్పారు. అంజాన్ ఆల్ ఇండియా కిసాన్ సభకు ప్రధాన కార్యదర్శిగా కూడా ఉన్నారని ఆయన సేవలు అందరికీ ఆదర్శప్రాయమనీ కామేశ్వర రావు తెలిపారు.ఆయన మృతి రైతాంగానికి, భారత కమ్యూనిస్ట్ పార్టీకి తీరనిలోటనీ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

చింతాడ ప్రచారంలో అభ్యర్థి డా.తిరుపతి

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ పాలనలో వైఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని, కాంగ్రెస్ పాలన పట్ల ఇప్పటికీ అందరిలో నమ్మకం ఉందని ఎస్‌కోట కాంగ్రెస్ పార్టీ(ఇండియా కూటమి) అభ్యర్థి డా. గేదెల తిరుపతి అన్నారు. మండలంలోని చింతాడ గ్రామంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్ళి నివాళి అర్పించారు. అనంతరం ఇంటింటికి తిరిగి కాంగ్రెస్‌ను గెలిపించాలని, హస్తంకు ఓటెయ్యాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్ర కలిగిన పార్టీగా, నిరంతరం ప్రజలకు సేవలు అందించే కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లానేత దేగల అప్పలరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోని అప్పారావు, ఇతర నేతలు పాల్గొన్నారు.

ఓటు సామాన్యుడి చేతిలో ఆయుధం

ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి జి.వి.ఆర్ కాలేజ్ గ్రౌండ్ ఆవరణలో ఆశయ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో యువతకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. విజయనగరం జిల్లాలో ఓటు శాతం పెంచలని కలెక్టర్ అందేశాలమేరకు స్వచ్ఛంద సేవా సంస్థలు యువజన సంఘులు ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేయాలని ఆశయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ ఓటు వున్న వారు ఓటుహక్కు ను వినియోగించుకొని సమాజానికి ఉపయోగకరమైన, నాయకులను ఎనుకోవాలని ధన రాజకీయాలకుపోవొద్దని సూచించారు. ప్రజలకు మేలు చేసే వారినే ఎన్నుకోవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును మరువకుండా తప్పక వినియోగించాలి. ఓటును ఆయుధంగా ఎక్కుపెట్టాలని. అలాగే 18 సంవత్సరాల నిండిన యువ ఓటర్లు ఓటు వేసి ప్రజాస్వామ్యం అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. అనంతరం యువతచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ సభ్యులు, యువత పాల్గొన్నారు.

సిరిపురంలో వైసీపీని వీడి టీడీపీలోకి చేరికులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలంలోని సిరిదేవిపురంలో పలు కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ పార్టీలో చేరారు. చీపురుపల్లి నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు టిడిపి కండువా కప్పి వారిని సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తాడ్దే సన్యాసినాయుడు, కోట్ల మోతి నాయుడు టిడిపి నాయకులు జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు రౌతు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

వీలుపర్తిలో నేడు ఎమ్మెల్యే కడుబండి ఎన్నికల ప్రచారం

మండల పార్టీ అధ్యక్షుడు జగ్గుబాబు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వీలుపర్తి గ్రామంలో శనివారం ఉదయం 11 గంట లకు శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగబాబు తెలిపారు. శనివారం నిర్వహించబోయే ఈ ప్రచార కార్యక్రమానికి మండలంలోని వివిధ హోదాలలో వున్న చైర్మన్‌లు, డైరెక్టర్‌లు ఎంపీపీ, జడ్పీటీసీలు జేసీస్ కన్వీనర్, సచివాలయం కన్వీనర్లు, గృహసారదులు, బూత్ కమిటీ సభ్యులు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొని కార్యక్రమంను విజవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

టిడిపి మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు

విశాలాంధ్ర-మెంటాడ: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడాలని అభివృద్ధి సంక్షేమం రాష్ట్రానికి రెండు కళ్ళు లాంటివని వాటిని సమర్థవంతంగా అమలుపరిచే విజన్ గల నాయకుడు చంద్రబాబు అని టిడిపి మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చల్లపేట కంటుభక్తు వలస జీడీవలస గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ఎందుకు ఓటు వేయవద్దో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తాదో అని వివరించారు. ఆయనతో పాటు తెదేపా, జనసేన, బిజెపి నాయకులతో కలసి అరుకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, సాలూరు నియోజకవర్గం శాసన సభ అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి విజయం కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారన్నారు. అభివృద్ధిని విస్మరించి సంక్షేమం ముసుగులో సర్వం దోచుకున్నారని అన్నారు. అటువంటి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు తెదేపా జనసేన బిజెపిలో కూటమిగా ఏర్పడ్డాయన్నారు. కూటమి తరుపున అరకు ఎంపీ అభ్యర్థిగా బిజెపి తరఫున పోటీ చేస్తున్న కొత్తపల్లి గీత ను కమలం పువ్వు గుర్తుపై, అదేవిధంగా సాలూరు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా తెదేపా తరఫున పోటీ చేస్తున్న గుమ్మడి సంధ్యారాణి కి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గెద్ద అన్నవరం గొర్లె ముసలి నాయుడు మాజీ ఎంపిటిసి. పల్లె సింహాద్రి తాడ్డి సూర్యనారాయణ సిరిపురం గురునాయుడు రెడ్డి సత్యనారాయణ తాడ్డి రామకృష్ణ మణిపూరి అప్పలనాయుడు టిడిపి పార్టీ సీనియర్ నాయకులు జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహదం

వాకర్స్ క్లబ్ గవర్నర్ జామి నారాయణ స్వామి



విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : మండుటెండల్లో కార్యార్థులై జిల్లా కేంద్రానికి వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని వాకర్స్ క్లబ్ గవర్నర్ జామి నారాయణ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఉడా కాలనీలో వాకర్స్ క్లబ్ ప్రతినిధులు ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వాకర్స్ గవర్నర్ నారాయణ స్వామి మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు కారణంగా అత్యవసర పనిమీద తిరుగుతున్న వారికి వడదెబ్బకు గురికాకుండా పట్టణంలోని వివిధ వాకర్స్ క్లబ్బు లు ఒక్కొక్కరు ఒక్కొక్క ప్రాంతంలో, కూడలిలో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేసి పాదచారులకు, వాహన చోధకులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ మజ్జిగ చలివేంద్రం ద్వారా మంగళవారం వందల మందికి మజ్జిగను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ మజ్జిగ చలివేంద్రాన్ని ఎండ వేడిమి తగ్గేవరకు కొనసాగిస్తామని గవర్నర్ నారాయణ స్వామి పేర్కొన్నారు. ఈవినింగ్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉడా కాలనీ ఆంజనేయ గుడి కూడలి లో జరిగిన ఈ కార్యక్రమ%శీ% లో 4%ం% రాజు. వి.సుబ్బరాజు, జి.కృష్ణం రాజు, కొత్తలి ఎర్రి నాయుడు, ఎం.త్రినాథ రావు, జి.సన్యాసిరాజు, పి.రామరాజు, పి.విశ్వనాథం కె.వి.రమణమూర్తి, టి.చిరంజీవిరావు, రామారావు, మహన్ దాత, నారాయణ రావు, జనార్ధనరావు, కె.శ్రీనివాసరావు టి.చిన్నారావు,ఎస్.గౌరీప్రసాద్, కాళిదాసు తోపాటు క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగావకాశాలపై దగా

కేంద్ర, రాష్ట్ర ప్రాలకులకు ఓటుద్వారా బుద్ధిచెప్పండి

ఏఐవైఎఫ్ వ్యవస్థాపక దినోత్సవంలో సీపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు యువత సిద్ధంకావాలి

విశాలాంధ్ర-బొబ్బిలి: నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగావకాశాలు లేకుండా దగా చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలకులకు ఓటు హక్కు ద్వారా వారికి తగిన బుద్ధి చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ పిలుపునిచ్చారు. అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 65వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారకభవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి, ప్రస్తుత సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఒమ్మి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు నిరుద్యోగ యువతను ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తీవ్రంగా విఫలం చెందారని నిరుద్యోగ యువతను నిలువునా మోసంచేశాయని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ స్వయం ఉపాధి అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు వలసవెళ్ళి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మెగా డీఎస్సీకావాలని చదువుకున్న నిరుద్యోగ యువత కు జగన్మోహన్ రెడ్డి దగా డిఎస్సి ఇచ్చారని మండి పడ్డారు. నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై అఖిలభారత యువజన సమైక్య నిరంతరం పోరుబాట కొనసాగించాలని. భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలకు యువత సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వాలకు ఓటు హక్కు ద్వారా యువత తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఇండియా కూటమి బల పరిచిన అభ్యర్థులను గెలిపించి. మతోన్మాద శక్తులను ఓడించి. ప్రజాస్వామ్యాన్ని. రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మునకాల శ్రీనివాస్. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న. ఏఐవైఎఫ్. బొబ్బిలి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం మహేష్. ఇ.చిన్న. ఎస్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పాలనను ఆశీర్వదించండి

డిప్యూటీ స్పీకర్, నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అభివృద్ధి పాలనను ఆశీర్వదించి.. సంక్షేమ పాలనకు మరోసారి అవకాశం ఇవ్వండని 38వ డివిజన్ ఉడా కాలనీ లో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో శుక్రవారం డిప్యూటీ స్పీకర్, నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్ర స్వామి ప్రజలను అభ్యర్థించారు. ఉడాకాలనీ శివాలయం నుండి ప్రారంభమైన ఇంటింటి ప్రచారంలో మేయర్ విజయలక్ష్మి, జోనలించార్జ్ డా. వి ఎస్ ప్రసాద్, కోలగట్ల కుమార్తె అల్లుడు డాక్టర్ సంధ్య డాక్టర్ నాగాభిషేక్ తో కలిసి పాల్గొన్నారు. ఆ ప్రాంతానికి చేరుకోగానే ఎక్కడి ప్రజలు సాదరంగా ఆహ్వానించారు. భారీగా తరలివచ్చిన మహిళలు ర్యాలీలో పాల్గొని ఇంటింటి కీ వెళ్లి కోలగట్లకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా డాక్టర్ వి.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో కోలగట్ల వీరభద్ర స్వామి ఈ ఐదేళ్లలో చేసి చూపించారన్నారు. అన్ని డివిజన్ లలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి, లంచగొండితనం లేని పాలన అందించారన్నారు. క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించారన్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలు వల్ల అప్పులు పెరిగాయని ప్రతిపక్షం విమర్శిస్తుందని అదే పరిస్థితుల్లో ఎన్నికల మేనిఫెస్టోలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు జగన్ ఇస్తున్న పథకాలకు మించి ఇతర పథకాలను ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ మేనిఫెస్టో పట్ల ప్రజలు ఆకర్షితులు కావడం లేదని అన్నారు. తాజాగా తెలుగుదేశం ప్రకటించిన మేనిఫెస్టోలో బిజెపి అగ్ర నేతల ఫోటోలు లేకపోవడాన్ని తప్పుపట్టారు.రాబోయే రోజుల్లో ప్రకటించిన పథకాలను అందించ లేకపోతే బిజెపి నుండి వ్యతిరేకత వ్యక్తమవుతుందన్న ఉద్దేశంతో వారి ఫోటోలను మేనిఫెస్టోలో ముద్రించలేదని అన్నారు. చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలు ప్రజలందరికీ తెలిసిందేనని అన్నారు. ఇచ్చిన మాట ను నిలబెట్టుకుని మేనిఫెస్టోను చెప్పిన విధంగా అమలుచేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. స్థానిక కార్పొరేటర్ తొగురోతు సంధ్యారాణి మాట్లాడుతూ తమ డివిజన్లో ఎన్నడూ లేనంత అభివృద్ధి కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో సాగిందన్నారు. ఆయన చేస్తున్న కృషి నగరాభివృద్ధి మరువలేనిదని అన్నారు. అభివృద్ధి ప్రదాతగా ఆయనను మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలందరి పైన ఉందన్నారు. వైసిపి బలపరిచిన పార్లమెంటు అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ ను, శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామిని మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బొబ్బాది త్రినాధరావు, బొబ్బాది విజయలక్ష్మి, నారాయణప్పడు తదితరులు పాల్గొన్నారు.

పత్రికల గొంతునొక్కిన వైసీపీ

ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి కళా వెంకటరావు

విశాలాంధ్ర-గరివిడి : ఈ ప్రభుత్వం ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ప్రశ్నకు ప్రశ్న వేసి ఇంకా వినకపోతే వారిని తప్పుడు కేసులు పెట్టి గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం హింసిం చిన సంగతిని ప్రజలంతా గుర్తుంచుకోవాలని ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి కళా వెంకటరావు అన్నారు. గరివిడి ఆ పార్టీ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అన్ని వ్యవస్థలను, అన్ని వర్గాలను, విధ్వంసం చేసిన ఈ ప్రభుత్వాన్ని ఇలాగే కొనసాగినిద్దామా..వద్దా అనేది తేల్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పుడు సమయం ఆసన్నమైంది.. ఈ నెల 13 న జరిగే ఎన్నికలో ఈ ప్రభుత్వానికి అన్ని వర్గాలు కలసి చరమ గీతం పాడాలన్నారు. వైసిపి ప్రభుత్వం 57 కార్పొరేషన్ వేసి, పాలకవర్గ సభ్యులు, చైర్మన్లను నియమించి వారు కూర్చోడానికి కార్యాలయం లేకుండా చేసిందని, ఇది జగన్మోహన్ రెడ్డి పాలనకు నిదర్శనంగా ఉంది. ఈ దుష్టపాలనకు ఏ పేరు పెట్టాలో చరిత్రకారులకు కూడా అర్థం కావడం లేదన్నారు. కూటమి సభకు సభలకు ప్రజాస్పందన చూస్తే అన్ని వర్గాలు దుష్ట ప్రభుత్వ నుంచి, జగన్ నుంచి స్వేచ్ఛను కోరుకుంటున్నట్టు అర్థమవుతుంది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు, నియోజకవర్గ బిజెపి సమన్వయకర్త ఎస్విఎల్ ఎన్ రాజు, జనసేన జిల్లా ప్రచార కార్యదర్శి కోట్ల కృష్ణ తదితరులు ఉమ్మడి మేనిఫెస్టో ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నాయకులు వెన్నె సన్యాసినాయుడు, తిరుమల్ రాజు, కిరణ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యంగా ఓటేయొచ్చు !

విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక సదుపాయాలు

పోలింగ్ కేంద్రంలోకి వెళ్లడానికి ర్యాంపులు, వీల్‌చైర్లు

బ్రెయిలీ లిపిలో నమూనా బ్యాలెట్ పేపర్

వృద్ధులు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్‌కు అవకాశం

విశాలాంధ్ర-విజయనగరం: దేశంలోని 18 ఏళ్లు నిండిన ప్రతీ పౌరునికీ ఓటుహక్కు కల్పించింది మన రాజ్యాంగం. కుల, మత, వర్గ, పేద, దనిక, స్త్రీ, పురుష బేధా లేకుండా పౌరులందరికీ ఓటువేయడానికి సమాన అవకాశం కల్పించింది. దీనిలో భాగంగా జిల్లాలో శతశాతం ఓటింగ్ నమోదు చేసే లక్ష్యంతో జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశాల మేరకు, వివిధ వర్గాల ప్రజలకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లాలో ఉన్న విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తాము ఓటు వేసేందుకు అనువైన వాతావరణాన్ని, వసతులను, ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు.

అన్ని పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు

దివ్యాంగులు తమ ఓటుహక్కును వినియోగించుకొనేందుకు పోలింగ్ కేంద్రంలోకి చేరుకొనేవిధంగా అన్ని పోలింగ్ కేంద్రాలవద్దా ర్యాంపులను నిర్మించించారు. జిల్లా వ్యాప్తంగా 1847 పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు ఏర్పాటు చేయగా, సాలూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న మెంటాడ మండలంలో కూడా 50 పోలింగ్ కేంద్రాలకు ర్యాంపులను ఏర్పాటు చేయడం జరిగింది. వీల్ చైర్లు, త్రిచక్ర వాహనాల ద్వారా వీరు ర్యాంపుల మీదుగా పోలింగ్ కేంద్రంలోనికి సులువుగా చేరుకోవచ్చు. పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర కనీస సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

అందుబాటులో వీల్‌చైర్లు

నడవలేని వారిని పోలింగ్ కేంద్రంలోకి చేర్చేందుకు వీల్‌చైర్లు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 716 వీల్‌చైర్లును సిద్ధం చేశారు. రాజాం నియోజకవర్గంలో 144, బొబ్బిలిలో 113, చీపురుపల్లిలో 138, గజపతినగరంలో 76, నెల్లిమర్లలో 56, విజయనగరంలో 76, శృంగవరపుకోట నియోజకవర్గంలో 87, మెంటాడ మండలంలో 26 వీల్‌చైర్లు అందుబాటులో ఉంచుతున్నారు. ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ ఎస్కార్ట్‌ల సహకారంతో వీల్‌చైర్ల ద్వారా దివ్యాంగులు, వయోవృద్ధులు పోలింగ్ కేంద్రంలోకి చేరుకొని ఓటు వేయవచ్చు.

బ్రెయిలీ లిపిలో..

అంథుల కోసం ప్రత్యేకంగా బ్రెయిలీ లిపిలో ఓటర్ స్లిప్పులు, పోస్టర్లను ముద్రిస్తున్నారు. తమ ఓటు వివరాలను తెలుసుకొనేందుకు అంథులకు బ్రెయిలీ లిపిలో సుమారు 4,865 ఓటర్ స్లిప్పులను ముద్రించి, వారికి అందజేయనున్నారు. అలాగే బ్రెయిలీలో పోస్టర్లను ముద్రించి అన్ని పోలింగ్ కేంద్రాలవద్ద ఉంచుతారు. ఈ పోస్టర్లలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలు ఉంటాయి. బ్రెయిలీ తెలిసిన అంథులు వీటిని చదివి ఓటు వేయవచ్చు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద మాట ద్వారా కూడా పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను తెలియజేస్తారు. ఇవిఎం మిషన్లపై బ్రెయిలీ లిపిలో అభ్యర్థుల వరుస నంబర్లను తెలియజేసే సౌకర్యం ఎన్నికల కమిషన్ అందుబాటులోకి తెచ్చింది.

హోమ్ ఓటింగ్ కు అవకాశం

పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయడానికి అవకాశం లేని 85 ఏళ్లు పైబడిన వయో వృద్ధులు, 40 శాతం వికలాంగత్వం దాటిన విభిన్న ప్రతిభావంతులు తమ ఇంటివద్దనే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ ఈ ఏడాది కొత్తగా అందుబాటులోకి తీసుకువచ్చింది. జిల్లాలో సుమారు 21,993 మంది విభిన్న ప్రతిభావంతులు, 85 ఏళ్లు పైబడిన సుమారు 7181 మంది వృద్ధులు ఉన్నట్లు గుర్తించారు. వీరిలో హోమ్ ఓటింగ్ సదుపాయాన్ని వినియోగించుకోవడానికి 86 మంది దివ్యాంగులు, 156 మంది వృద్ధులు ధరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 7వ తేదీ నుంచి 10 తేదీ మధ్య అధికారులు వీరి ఇళ్లకు వెళ్లి ఓటు తీసుకుంటారు. దీనికోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

ఓటర్ గైడ్లు పంపిణీ

ఓటు హక్కు వినియోగంపై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు ఓటర్ గైడ్లను ముద్రించారు. ఇలా సుమారు 35,000 ఓటర్ గైడ్లను ముద్రించి, దివ్యాంగులకు, వయో వృద్ధులకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఓటు పొందే విధానం, వేసే విధానం, పోలింగ్ కేంద్రం ఏర్పాటు, నిర్వహణ, ఇవిఎంల ద్వారా, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే విధానం, హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించే పద్ధతి, సాక్షం యాప్ తదితర అంశాలను ఈ ఓటర్ గైడ్లలో పొందుపరిచారు.

సాక్షం యాప్

దివ్యాంగుల సహాయం కోసం ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా సాక్షం యాప్‌ను రూపొందించింది. ఓటరుగా నమోదు చేసుకోవడం, మార్పులు, చేర్పులు, పోలింగ్ కేంద్రాన్ని తెలుసుకోడం, వీల్ చైర్, రవాణా సదుపాయాన్ని కోసం అభ్యర్థన, అంథులకు వాయిస్ ద్వారా సహకరించడం, వినికిడి లోపం ఉన్నవారికి టెక్ట్స్ టు స్పీచ్ థెరపీ తదితర సహాయ సహకారాలను ఈ యాప్ ద్వారా విభిన్న ప్రతిభావంతులు పొందవచ్చు.

మోడల్ పోలింగ్ స్టేషన్లు

దివ్యాంగుల్లో ఓటు వేసే విధానం పట్ల మరింత అవగాహన కల్పించేందుకు, వారిని పోలింగ్ కేంద్రాలకు రప్పించేందుకు జిల్లాలో రెండు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. విజయనగరంలోని కొత్త అగ్రహారం, నెల్లిమర్ల నియోజకవర్గంలోని డెంకాడ మండలం పూతికపేట పోలింగ్ కేంద్రాలను మోడల్ పోలింగ్ కేంద్రాలుగా తీర్చి దిద్దారు. ఇక్కడ ర్యాంపులు, త్రాగునీరు, వైద్య సదుపాయంతోపాటు, ప్రత్యేక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేశారు.

విస్తృత అవగాహనా కార్యక్రమాలు

విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు, హిజ్రాలకు అవగాహన కల్పించి, వారికి ప్రత్యేక సదుపాయాలను కల్పించి, వీరందరిచేతా ఓటు వేయించేందుకు దివ్యాంగుల సంక్షేమశాఖ ఎడి జివిబి జగదీష్‌ను సౌలభ్య నోడల్ అధికారిగా, జిల్లా కలెక్టర్ నియమించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంతోపాటు, నియోజకవర్గ కేంద్రాల్లో కూడా అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేకంగా దివ్యాంగుల ర్యాలీ చేశారు. వయో వృద్ధులకు ప్రేమ సమాజంలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. హిజ్రాలకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటు కలిగి ఉన్న విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు, హిజ్రాలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.

సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా తనను, ఎం పి అప్పలనాయుడు ను గెలిపించండి

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన



విశాలాంధ్ర-బొబ్బిలి: ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో సీఎం గా చంద్రబాబు నాయుడు ను ఎమ్మెల్యేగా తనను ఎంపీగా అప్పలనాయుడు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. గురువారం మండలంలో గల చిత్రకోటబొడ్డవలస, దిబ్బగుడ్డివలస, నారాయణప్పవలస, కాసిందొరవలస, గొర్లె సీతారాంపురం, కొత్తపెంట తదితర గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు.కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన ఎన్నికల ప్రచారం కు విశేష స్పందన లభించింది. ఈ ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ శ్రీ మరిశెర్ల రామారావు నాయుడు మండల పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, కునుకు రమ, కునుకు.శివ కునుకు.కృష్ణ మూర్తి కునుకు.ఎరుకునాయుడు, కునుకు.వెంకటరమణ, గొర్లె ఈశ్వరప్రసాద్, చోడవరపు సూర్యనారాయణ, బేతనపల్లి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులు వద్ద కనీస వసతులు కల్పించాలి



విశాలాంధ్ర-శృంగవరపుకోట : వేలాదిమంది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్నారని, అయితే తీవ్ర ఎండలు దృష్ట్యా పనులు వద్ద కనీస మౌలిక వసతులు కల్పించకపోవటం బాధాకరం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఉపాధి పనులు వద్ద సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఓటరు అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకుడు డి.సూర్యారావు కోరారు. 18వ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కమిషన్ నిర్వహిస్తున్న స్వీప్ కార్యక్రమానికి తోడుగా ఎస్.కోట గ్రామ పంచాయతీ చింతలచెరువు వద్ద పనిచేస్తున్న 250 మంది ఉపాధి హామీ కూలీలకు ఓటరు అక్షరాస్యత వేదిక ద్వారా ఓటు ప్రాముఖ్యతపై డి.సూర్యారావు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుకి నోటును తిరస్కరిద్దాం. మన భవిష్యత్తు మన బిడ్డల భవిష్యత్తును నిర్ణయించే ఓటును ఆత్మగౌరవంతో ముందడుగువేద్దాం అనే నినాదాలు ఇచ్చారు. ఈ నెల 13న భారత పార్లమెంట్, రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయని మనకు నచ్చిన అభ్యర్థులకు ఓటు వేసి.. మనకు సేవ చేసే ప్రభుత్వాన్ని, సేవ చేసే నాయకుల్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.

డాక్యుమెంట్లు పోయినవి

27-04-2024 ఉదయం 11:00 గం॥ నుండి 11:30 కోలగట్ల వారి వీధి నుండి మూడులాంతర్ల జంక్షన్, విజయనగరం వద్ద డాక్యుమెంట్లు పోయినవి.

డాక్యుమెంట్ నెం. 3089/2016, 1270/2016, డాక్యుమెంట్ పేరు: **కొయలాడ నివేదిత** భర్త కోయలాడ వెంకట సత్యవీంద్రకుమార్. పై డాక్యుమెంట్లు దొరికినవారు ఈ దిగువ అడ్రస్‌కు అందజేయగలరని మనవి.

49-7-1, ఫ్లాట్ నెం.101, గ్రీన్ వాటిక అపార్ట్‌మెంట్స్, లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, మొబైల్: 7989465654

Declaration about Criminal Cases

Name and address of candidate: Adapaka Suribabu;10-76, Velduru,Poosapatirega, Vizianagaram, Andhrapradesh, 535213.

Name of political party : Reforms Party of India

Name of Election : General Election to Andhrapradesh Legislative Assembly'2024

Name of constituencies : 15-Cheepurupalli and 17-Nellimarla

I Adapaka Suribabu, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No	Pending Criminal Cases			Details about cases of conviction for criminal offences	
	Name of Court	Case No. & Status of the case(s)	Section of Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	PDJ, Vizianagaram (Excise court)	CC1355/2020 TRAIL	IPC 324, 323. Allegation is harm to child with Nail cutter	Nil	Nil

Sd/- Adapaka Suribabu

నేషనల్ రెఫరీ సెమినార్‌కు దేశవ్యాప్తంగా 150 మంది క్రీడాకారులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రాజీవ్ ఇండోర్ స్టేడియం నందు మే మే 3 నుండి 5 తేదీలలో జరుగుతున్న నేషనల్ రెఫరీ సెమినార్‌కు దేశవ్యాప్తంగా 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం నందు పాల్గొన్న క్రీడాకారులకు ఇంటర్నేషనల్ క్లాస్ 1 రెఫరీ తిరుమల్ జయపాల్ చే తర్ఫీదు ఇచ్చి సర్టిఫికెట్ అందించబడుతుందని న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ వేణుగోపాల్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఏపిటిఏ అధ్యక్షులు పి అచ్చుతారెడ్డివిజయనగరం తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు గురనాఅయ్యలు, తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ కె శ్రీహరి, ఎన్ ఏ పి టి ఏ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. అచ్చంనాయుడు, వైస్ ప్రెసిడెంట్. ఎస్.కె నయబ్ రసూల్ , ఈసీ మెంబెర్స్ శ్రీనివాసులు హాజరుకాన్నారు.

నగరాభివృద్ధి కోలగట్ల వీరభద్రస్వామితోనే సాధ్యం

డిప్యూటీ మేయర్ శ్రావణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరాభివృద్ధి కోలగట్ల వీరభద్రస్వామితోనే సాధ్యమైందని, అన్ని రంగాలు అభివృద్ధిచెందాలంటే మరోసారి ఆయనను గెలిపించాల్సిన అవసరం ఉందని వైసిపి రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. 12వ డివిజన్ బుంగ వీధి, బూడు వీధి తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తన తండ్రి కోలగట్ల వీరభద్ర స్వామి నగరంలో చేసిన అభివృద్ధి, రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఆమె రాకను పురస్కరించుకుని స్థానిక వైసిపి నాయకుడు బొంగ భానుమూర్తి, వెత్సా శ్రీనివాసరావు భారీ ఏర్పాట్లు చేశారు. డప్పు వాయిద్యాలు, పులి వేషాలతో ఘనంగా స్వాగతం పలికారు. అడుగడుగునా పూల వర్షాన్ని కురిపించారు. మందుగుండు సామాగ్రి కాల్చారు. మహిళలు అధిక సంఖ్యలో మంగళ హారతులు ఇచ్చి, విజయ తిలకాల దిద్దారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఏ ప్రాంతానికి వెళ్లిన కోలగట్ల వీరభద్ర స్వామికి ప్రజా మద్దతు అనుహ్యంగా లభిస్తుందన్నారు. ప్రజాబలం కోలగట్లకు బాసటగా నిలుస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ధి పొందారు కనుకనే ఇంతటి స్పందన లభిస్తోందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. మరోసారి ఆయనను శాసనసభ్యులుగా గెలిపించినట్లయితే నగరం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజలు అమాయకులు కారని ప్రస్తుతం సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా ఎవరు ఎటువంటి సేవ, అభివృద్ధి చేస్తున్నారో తెలుసుకుంటున్నారని కావున గతం వలె కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోరని అన్నారు. స్థానిక కార్పొరేటర్ రేగాన రూపా దేవి మాట్లాడుతూ అభిమాన నాయకుడిగా కోలగట్ల వీరభద్ర స్వామి అందరి నోట కీర్తింపబడుతున్నారన్నారు. నగరాభివృద్ధితోపాటు డివిజన్ల అభివృద్ధి కూడా ఆయన నేతృత్వంలో కొనసాగిందన్నారు. అటువంటి నాయకుడిని మరలా గెలిపించినట్లయితే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా అనునిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి కోలగట్లని అన్నారు. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ దొంకాడ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి కోఆర్డినేటర్ గా గోవిందరాజులు బాధ్యతలు

విశాలాంధ్ర- చీపురుపల్లి: చీపురుపల్లి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో కోఆర్డనేటర్ బి.వి గోవిందరాజులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ రక్త నిల్వలు చేసి కావలసిన వారికి ఇచ్చేందుకు ఇక్కడనే, ప్లాస్మా, ప్లేట్లెట్స్ కూడా ఏర్పాటుకు త్వరితగతిన లైసెన్స్ తీసుకొనుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. లైసెన్స్ వచ్చిన తరువాత దీనిని పూర్తిస్థాయిలో అభివృద్ధికి అందరూ సహకరించవలసిందిగా కోరడమైనది. ఈ సందర్భంగా మొదటిసారిగా, సోమవారం 6న ఉదయం 8 గంటలకు రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. కావున రక్త దాతలు అందరూ వచ్చి రక్తదానం చేయవలసిందిగా కోరారు. ఆసక్తి సేవాభావంగల ల్యాబ్ టెక్నీషియన్ అభ్యర్థులు, కంప్యూటర్ ఆపరేటర్, డాక్టర్, సహాయకులుగా పనిచేయుటకు దరఖాస్తులు కోరడమైనది. ఇందులో మేనేజింగ్ కమిటీ మెంబర్ రెడ్డి రమణ, ఆర్ శ్రీనివాస్ పట్నాయక్, రిటైర్డ్ ఏడి ఎం కృష్ణమూర్తి, కె ప్రసాద్ రావు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి మండలం, రావివలస పంచాయతీ పైలపేట గ్రామానికి చెందిన పలువురు టీడీపీలో చేరారు. చీపురుపల్లి నియోజకవర్గం, చీపురుపల్లి మండలం చీపురుపల్లి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళావెంకట రావు సమక్షంలో చీపురుపల్లి మండలం,రావివలస పంచాయతీ సర్పంచ్ పనస జానకి రామ మణికంఠ మాజీ సర్పంచ్ గుసిడి రమణ, పైల త్రినాథరావు ఆధ్వర్యంలో 12 కుటుంబాలు గవిడి అప్పలనాయుడు, రాంబాబు, శంకర్రావు, లక్ష్మణరావు, లక్ష్మి, జగదీశ్వరి, బెల్లాన నాగరాజు, లక్ష్మి, లావణ్య, మహాలక్ష్మమ్మ,లత, రమణమ్మ వైసీపీని వీడి టీడీపీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రౌతు కామ నాయుడు పైల త్రినాథరావు ముసిడి రమణ మానస మణికంఠ రౌతు రమేష్ నాయుడు విసినిగిరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వృద్ధుల ఇబ్బందులు అర్థం చేసుకుని వారి పింఛను ఇంటి దగ్గర ఇచ్చే ఏర్పాటుచేయండి

ఎన్నికల సంఘానికి లోక్‌సత్తా విజ్ఞప్తి

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్రంలో ప్రతీ నెల ఇచ్చే సామాజిక పింఛన్లు మే నెలది లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసారు. వికలాంగులు, మంచంమీద కదలలేని స్థితిలో ఉన్న వారికి మాత్రం ఇంటికే పింఛను అందించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ నిర్ణయం వలన పింఛను దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం సరిగా లేదని, ఉదయం పది దాటితే ఎండ తీవ్ర రూపం దాల్చి నలభై డిగ్రీలు దాటి ఉంటుంది. ఈ ఎండలకు లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ తిరగలేక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. అలాగే కొంతమంది వారి ఆధార్ నెంబరు బ్యాంకు ఖాతాకి అనుసంధానం కాకపోవడం, మరికొంత మంది ఖాతాలు వాడక పోవడం ఇలాంటి చిన్న సమస్యల వలన వారికి పింఛను సొమ్ము అందని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అలాగే చాలా గ్రామాల్లో బ్యాంకులు దూరంగా ఉండడం, గిరి శిఖర గ్రామాల వారి పరిస్థితి మరీ దారుణంగా ఉందని. ఇలాంటి క్షేత్ర స్థాయి సమస్యల గూర్చి ఆలోచించకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం వలన సమస్యని కోరి తెచ్చుకున్నట్టుగా ఉందని తెలిపారు . ప్రతీ నెల ఒకటో తారీఖున ఉదయానికల్లా వారి పింఛను సొమ్ము చేతికి అందేది. ఇలా బ్యాంకుల్లో నగదు జమ చేసి వారిని తీసుకోమనడం వలన గందరగోళ పడుతున్నారు. జిల్లా గురించి ఒక సారి పరిశీలిస్తే జిల్లాలో 2,83,773 మంది పింఛను దారులు ఉన్నారు. 626 సచివాలయాల్లో 5,256 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తే ఒక ఉద్యోగికి సరాసరి 50 పింఛన్లు పడతాయి. ఇలా చేసినా మూడు రోజుల్లో పంపిణీ చెయ్యవచ్చును. గత నెల సచివాలయ ఉద్యోగులు ఈ పింఛన్ల పంపిణీ సక్రమంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసారు. ఈ నెల కూడా వికలాంగులకు, మంచం మీద ఉన్న వారికి అలాగే బ్యాంకు ఖాతాలు లేనివారికి ఇంటికి వెళ్లి ఇవ్వమన్నారు, మరి పనిలో పని మొత్తం లబ్దిదారులందరికీ ఇంటింటికీ వెళ్లి పంపిణీ చెయ్యమని ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చి ఉంటే సమస్య వచ్చేది కాదు, పింఛను దారులు ఈ ఎండలో ఇబ్బందులు పడేవారు కాదుని. తక్షణమే ఎన్నికల సంఘం స్పందించి పింఛను దారుల ఇబ్బందులు అలాగే ఎండలను దృష్టిలో ఉంచుకొని సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని లోక్ సత్తా పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు.

ఎన్డీఏ వస్తే అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపిస్తాం...

కరోనా సమయంలోనూ ప్రజలకు అందుబాటులో ఉన్నా..

కూటమి అభ్యర్థి లోకం మాధవి

విశాలాంధ్ర-డెంకాడ: జన విజయయాత్రలో భాగంగా శుక్రవారం డెంకాడ మండలంలోని అమ్మకం బొడ్డవలస జొన్నాడ గ్రామాలలో ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి అయిన లోకం నాగ మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతకాలంలో నియోజకవర్గం అధోగతి పాలయ్యిందని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానన్నారు. తనపై విమర్శలు గుప్పించిన ప్రస్తుత ఎమ్మెల్యేకు తూట లాంటి మాటలతో మరియు తగిన ఆధారాలతో సమాధానమిచ్చారు. కరోనా సమయంలో అమెరికా వెళ్ళిపోయి తలదాచుకున్నారని చెప్పి మీరు పదేపదే విమర్శిస్తున్నారు. అది సమంజసం కాదు ఎందుకు కాదు కింద వివరణ ఇస్తాను ఒకసారి చూడండి. కేంద్ర ప్రభుత్వం వారు ప్రతి దేశానికి కూడా లాక్ డౌన్ అనే పద్ధతిని అవలంబించారు, తద్వారా ఏ ప్రాంతం ప్రజలు ఆ ప్రాంతంలోనే ఏ దేశ ప్రజలు ఆ దేశంలోనే ఉండాల్సి వచ్చింది. ఆ రకంగా మాధవి అమెరికాలో ఉండిపోయారు తప్ప కరోనాకు భయపడి ఉండలేదు. పైగా కరోనా సమయంలో అక్కడినుంచి తన సొంత డబ్బులు పంపించి ఇక్కడ వారి సైన్యాన్ని ఉపయోగించి భోగాపురం మండలంలో 25 గ్రామాలకు ప్రతిరోజు కూరగాయలు నిత్యవసర సరుకులు కొన్ని రోజులు పాటు పంపిణీ చేశారు అప్పుడు జరిగిన కార్యక్రమాలు అన్నీ కూడా మీరు చూశారు కదా ఒకవేళ చూడకపోతే మర్చిపోయి ఉంటారు మరుపు మానవ సహజం కాబట్టి మీకు గుర్తు చేయడం కోసం ఆనాటి ఫోటోలు కొన్ని పంపిస్తున్న ఒకసారి అబ్జర్వ్ చేయండి. అంతేకాకుండా చెన్నై బెంగళూరు తదితర ప్రాంతాలకు వలస వెళ్లిన ఈ ప్రాంత ప్రజలు తిరుగు ప్రయాణం అయ్యేటప్పుడు కోరంటైన్ సెంటర్లని అప్పుడు ఎస్టాబ్లిష్ చేశారండి అందుకు మిరాకిల్ కళాశాలలోనూ అలాగే మిరాకిల్ సాఫ్ట్వేర్ సంస్థ ప్రాంగణంలోనూ వివిధ కోరెంటెన్ సెంటర్లు నెలకొల్పి సమాజ సేవలో భాగస్వాములు అయ్యారండి. అంతేకాకుండా అంతకుముందు సంభవించిన ప్రకృతి వైపరీత్యం హుదూద్ లాంటి ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు ఎన్డీఆర్ఎఫ్ టీమ్ ఒకటి కేంద్ర ప్రభుత్వం వాళ్ళు పంపించారు ఆ ఎన్ డి ఆర్ ఎఫ్ టీం తో కలిపి పని చేసి సమాజ సేవలో భాగస్వాములు అయ్యారు ఎలాగో చెప్పమంటారో ఎన్డీఆర్ఎఫ్ టీమ్ కి అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ అవసరమైన సామాగ్రిని కల్పిస్తూ కటింగ్ మిషన్స్ ట్రాక్టర్లు క్రేన్లు వాటికి అవసరమైన ఇంధనం సరఫరా చేశారు అలాగే వాళ్ళు ఉండడానికి వసతి తినడానికి భోజనము కొన్ని రోజులు పాటు ఏర్పాటు చేసి సమాజ సేవలో ఉన్న లోకం నాగ మాధవి పై విమర్శలు చేయటం మీ సంకుచిత మనస్తత్వానికి నిదర్శనం అని నిరూపణతో ఇంకొకసారి తేటతెల్లమైంది. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు. మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్. మాజీ జడ్పీటీసీ. పతివాడ అప్పలనారాయణ. పార్లమెంట్ సెక్రెటరీ. కలిదిండి ఫణి రాజు. టీడీపీ. మండల అధ్యక్షులు. పల్లె భాస్కరరావు. జెనసేన ఉత్రాంధ్ర మహిళా ఆర్డినేటర్ తుమ్మి లక్ష్మి రాజ్. బొడ్డవలస నాయకులు. కోన. రామకృష్ణ. కోన శివ. రావుల కిరణ్.కోరాడ అప్పారావు. జొనవెల్లిమర్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు దిండి రామారావు. వీర మహిళా. అట్టాడ ప్రమీల. ఆర్డినేటర్. పైలా శంకర్. సీనియర్ నాయకులు పిన్నింటి. రాజారావు. తొత్తడి. సూర్య ప్రకాష్.కంది కిరణ్. ఎరింటి. రమేష్. పైల సురేష్. పైల శ్రీను, మహంతి శివ కుమార్. బూత్తల రామారావు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనలో ముందుండాలి

వైద్యాధికారి డా. ఆర్ సామ్రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర -జామి: క్షేత్ర సిబ్బంది గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ, ప్రజలకు సేవలు అందించి, లక్ష్య సాధనలో ముందుండాలని జామి వైద్యాధికారి డా.ఆర్. సామ్రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జామిలో క్షేత్ర సిబ్బందితో సమీక్ష సమావేశమును నిర్వహించితిరి. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, వడదెబ్బపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు విధిగా ప్రజలకు అందుబాటులో సబ్ సెంటర్ల వద్ద ఉంచి, ప్రజలకు ఓ.ఆర్.ఎస్.ద్రావణమును అందించాలని తెలియజేశారు. గర్భిణీల నమోదు, నాలుగు తనిఖీలు, ప్రసవాలు, టీకాలలో శతశాతం నమోదుకు కృషి చేయాలని తెలియజేశారు. ఆరోగ్య కేంద్రాల వద్ద ఓ.ఆర్.టి.కార్నర్లను నిర్వహించడం, వడదెబ్బ కరపత్రా లను పంపిణీ చేయాలని కోరారు. ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించి, సాధారణ కాన్పులకు కృషిచేయాలన్నారు. లక్ష్యసాధనలో వెనుకబడిన వారికి, రానున్న రోజులలో ఉపేక్షించేది లేదని తెలియజేశారు. పనితీరే ప్రామాణికమని, ప్రజలకు సేవలు అందించడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.అనిల్ ప్రేమ్ కుమార్, సిహెచ్ఓ ఫ్లొరెన్స్, హెచ్.వి.భవాని, ఎ.ఎన్.ఎమ్.లు, ఎమ్.ఎల్.హెచ్.పి.లు తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్‌పై భూ యజమానుల ఆగ్రహం

విశాలాంధ్ర-భోగాపురం : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఈసారి ప్రతిపక్షాలు వైసిపి ప్రభుత్వం పై సంధిస్తున్న ప్రధాన అస్త్రం. ఎన్నికల వేళ ఎక్కడ చూసినా ఈ చట్టం గురించే చర్చ జరుగుతుంది. సోషల్ మీడియా లో ఎక్కువగా ట్రోల్ అవుతున్న అంశం కూడా భూ హక్కు చట్టం గురించే. భూమి మీద సొంతదారుకు సంపూర్ణ హక్కు ఇవ్వాలన్నదే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లక్ష్యమని, భూములకు హద్దులు నిర్ణయించి, రికార్డును నవీకరించి, రిజిస్ట్రేషన్లు చేసి మళ్లీ రైతులకు అందించే కార్యక్రమంపై దుష్ప్రచారం చేయడం తగదని వైసిపి ప్రభుత్వ ప్రతినిధులు ఇస్తున్న వివరణలు ప్రజల ఆందోళనలు తగ్గించేలా లేవు. ఈ చట్టం ద్వారా తాత తండ్రుల నుంచి ఉన్న భూములపై హక్కు కోల్పోతామని ప్రజలు భయపడుతున్నారు. న్యాయవాదులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యా వేత్తలు ఈ చట్టం గురించి సమగ్రంగా వివరించి ఖండించారు. మరోవైపు వారసత్వంగా ఇచ్చే భూపట్టా పుస్తకాలపై ప్రభుత్వ రాజముద్ర ఉండాలి కానీ జగన్ ఫోటో ముద్రించడం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. భూవివాదాలలో కోర్టులకు వెళ్లకుండా ట్రిబ్యునల్ ఆశ్రయించాలని ఈ చట్టంలో పేర్కొవడంతో మరింత అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ప్రజలు అంటున్నారు. మా భూములు మేము ఆన్లైన్ చేసుకోవడానికే రెవెన్యూ అధికారులు లక్షలు వసూలు చేసున్నారని, వీటిని అరికట్టకుండా ఇలాంటి చట్టాలు తేవడం అన్యాయమని భూయజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు వైసిపి మద్దతు దారులుగా ఉన్న వారు కూడా ఈ చట్టానికి బయపడి కొరివితో తలాగోక్కోవడం ఎందుకని అభిప్రాయపడు తున్నారు. ఇలాంటి చట్టంను వైసిపి ప్రభుత్వం ఎందుకు తీసుకువచ్చిందనేది పక్కన పెడితే వైసిపికి ఈ చట్టం పెద్ద ఎదురుదెబ్బే. రానున్న ఎన్నికలలో వైసిపి అధికారంలోకి రాలేకపోతే దానికి ప్రధాన కారణం మాత్రం ఈ ల్యాండ్ టైటిలింగే.

రెండోసారి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కు అవకాశం ఇవ్వండి :ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టి అవినీతి రహిత పాలన, సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు శత శాతం అమలు చేశారని సీఎం గా రెండోసారి అధికారంలోకి రావడానికి అండగా ఉండాలని ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా తనను ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. శుక్రవారం పురపాలక సంఘం పరిధిలోగల. మల్లంపేట 23, 24, 25. వార్డులలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి. శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు ఆద్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. మే 13న జరగబోయే ఎన్నికలలో. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి. వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి. ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ లను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు, మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యూత్ అధ్యక్షులు శంబంగి శ్రీకాంత్, జేసీఎస్ కన్వీనర్లు తమ్మిరెడ్డి దామోదర్, రేజేటి విశ్వేశ్వరరావు న్యాయవాది రూంకానా ప్రసాద్ పాల్గొన్నారు.

జగన్ ఆరాచక పాలనకు చరమగీతం పాడండి?

ఉపాధి పనుల్లో కిమిడి రామ్ మల్లిక్ నాయుడు ప్రచారం

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరాచక పాలనకు చరమగీతం పాడాలని చీపురుపల్లి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావును విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడును సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కిమిడి రామ్ మల్లిక్ నాయకుడు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం బుధరాయవలస ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలను ఉద్దేశించి ఎన్నికలు ప్రచారం మల్లిక్‌నాయుడు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలసిన పరిస్థితి నెలకొంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పింఛన్లను నెలకు 4 వేలు పెంచటం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు వల్ల ప్రజలుకు ఎంతోమేలు కలుగుతుందన్నారు. రాష్ట్రం అంతా గంజాయి రాష్ట్రంగా మారటం యువత పూర్తిగా వ్యసనాలకు బానిస అవ్వటం జరిగిందన్నారు. న్యాయం గురించి మాట్లాడే నాయకులపై అక్రమ కేసులు బనాయించటం అన్యాయం అన్నారు. రాష్ట్రంలో సైకో పాలనకు చరమగీతం పాడేందుకే కూటమిగా బిజెపి, జనసేన, టిడిపి ఏర్పడిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అన్నారు. బుదరాయవలస గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్న వేతనదారుల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కె త్రిమూర్తులు రాజు,మండల దేశం పార్టీ అధ్యక్షులు తాడ్డే సన్యాసినాయుడు, ప్రధాన కార్యదర్శి కెంగువ ధనుంజయ, మండల టిడిపి నాయకులు పి. సన్యాసినాయుడు, కోట్ల మోతీలాల్ నాయుడు, ఆర్ వరం, సుబ్బ రాజు, మండల జనసేన పార్టీ అధ్యక్షురాలు రౌతు కృష్ణ వేణి, బిజెపి మండల అధ్యక్షుడు సరిది రామునాయుడు మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

నేడు వేపాడ మండల టీడీపీ సమావేశం

- పాల్గొననున్న విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్
- మండల పార్టీ అధ్యక్షుడు గొంప

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బానాధి గ్రామంలో శనివారం మధ్యాహ్నం 4 గంటలకు మండల తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు తెలిపారు.బానాది గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు స్వగృహంలో నిర్వహించబోయే తెలుగుదేశం పార్టీ సమావేశమునకు విశాఖ ఎంపీ అభ్యర్థి ముతుకుమిల్లి శ్రీ భరత్ హాజరవుతారని కావున మండలంలో ఉన్న సర్పంచులు ఎంపీటీసీలు మాజీ ఎంపీపీలు ఎంపీటీసీలు వివిధ హోదాలో ఉన్న నాయకులు బూత్ కమిటీ సభ్యులు హాజరవ్వాలని ఆయన కోరారు.

'జాతీయ విద్యావిధానం..ఆచరించదగిన అంశాలు' పై చర్చాగోష్టి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన "జాతీయ విద్యావిధానం 2020, దానిలోని ఆచరించదగిన అంశాలు" అనే శీర్షిక పై చర్చాగోష్టి నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిదిగా విచ్చేసిన భారతీయ శిక్షన్ మండల్ జాతీయ కార్యదర్శి బి ఆర్ శంకరానంద మాట్లాడారు. ఈ జాతీయ విద్యా విధానం విద్యార్థులయొక్క సంపూర్ణ మూర్తిమత్వ వికాసానికి ఏవిధంగా దోహద పడుతుదో తెలియజేశారు. కార్యక్రమంలో, డీన్ ఆచార్య జితేంద్ర మోహన్ మిశ్రా, వివిధ విభాగాధిపతులు డా.పరికిపండ్ల శ్రీదేవి, తదితర్లు పాల్గొన్నారు.

రైతుబజార్‌కు వచ్చి.. కాసేపు కూరగాయలు అమ్మి.. ఎన్నికల ప్రచారంలో కోళ్ళ లలిత కుమారి



విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామి లోని రోజువారీ కూరగాయల మార్కెట్ ..రద్దీగా ఉండే ఉదయం 7గంటల సమయంలో అక స్మాత్తుగా టీడీపీ అభ్యర్థి కోళ్ళ లలితకుమారి అక్కడ ప్రత్యక్షమయ్యారు. తన ఎన్నికల ప్రచా రంలో భాగంగా వచ్చిన ఆమె అక్కడకు వచ్చిన రైతులను ఓటువేయాలని కోరారు. ఇదే సమ యంలో స్థానిక కూరగాయల దుఖాణాల వద్దకు వెళ్ళి వారితో మాట్లాడారు. అదే సమయంలో లలితకుమారి సైతం దుఖాణంలోకి వెళ్ళి వ్యాపా రుల మాదిరిగా కూరగాయలను విక్రయిం చారు. అక్కడ ఉన్న కేదర్‌తోపాటు రైతులు, దుఖాణ దారులు ఆమె కలుపుగోలుతనానికి ఆశ్చపోయారు. అందరి మనస్తత్వం తెలిసిన ఆమె తనదైన శైలిలో అందరినీ ఆకట్టుకున్నారు. తనకు, ఎంపిగా పోటీచేస్తున్న శ్రీభరత్‌కు సైకిల్ గుర్తుపై ఓటువేయాలని ఆమె పదేపదే చెప్పి రైతుబజార్ అంతా పర్యటించి పలువురు రైతుల ఆశీర్వాదాలు కూడా తీసుకున్నారు. ఈ కార్య క్రమంలో మాజీ జెడ్‌పిటిసి బండారు పెద బాబు, మాజీ సర్పంచ్ ఇప్పాక వెంకట త్రివేణి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వర్రిరమణ, ఝాన్సీ, వర్రి లక్ష్మి, అల్లాడ పెద్ద పాల్గొన్నారు.

జగనన్న పనితీరును స్ఫూర్తిగా తీసుకొని పనిచేయండి

పార్టీ శ్రేణులకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు దిశానిర్దేశం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ముఖ్యమంత్రి జగనన్న పనితీరును స్ఫూర్తిగా తీసుకుని ఎస్.కోట నియోజకవర్గంలో ఉన్న 270 పోలింగ్ బూత్ లలో అందరూ ఏకమై ఈ పది రోజులు.. 24 గంటలు కష్టపడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎస్.కోట పట్టణంలోని శిరికి రిసార్ట్స్ లో శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, పార్టీ నాయకులతో ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ వాలంటీర్లు అందరూ రిజైన్ చేసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా చూడాలని నాయకులకు సూచించారు. ఇక బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్ళి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయమని ప్రచారం చేయాలన్నారు. మీరంతా గట్టిగా పనిచేస్తే జూన్ 4 ఎన్నికల ఫలితాల్లో వైసీపీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. మళ్ళీ ఎన్నికలయ్యాక వాలంటీర్లు అందరినీ యథాతథంగా నియమిస్తామని స్పష్టం చేశారు. బూత్ కమిటీ కన్వీనర్లు, వాలంటీర్లు, బూత్ కమిటీ సభ్యులు అందరూ సమన్వయంతో ఓటరు జాబితాలను క్షుణ్ణంగా అధ్యయనంచేసి ఎన్నికల కోసం సిద్ధం అవ్వాలని హితవుచెప్పారు. ఓటర్ల జాబితాలో ఎ) వైసీపీ అనుకూల ఓటర్లు, బి) తటస్థ ఓటర్లు, సి) ఇతర పార్టీల ఓటర్లను ముందుగా గుర్తించండి. తటస్థులు, ఇతరులను మన పార్టీ వైపు తిప్పుకునేలా చూడాలని సూచించారు. 2019-2024 మధ్య కాలంలో మ్యానిఫెస్టోలో ఉన్న ప్రతి అంశాన్ని నెరవేర్చాం. మళ్లీ ఇప్పుడు ఇచ్చిన హామీలను ధైర్యంగా ఇంటింటికి వెళ్లి చెప్పాలని బూత్ కన్వీనర్లు, సభ్యులకు మజ్జి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఇక పెద్దలు మంత్రి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉమ్మడి విజయనగరం జిల్లాలో అన్ని స్థానాల్లో విజయఢంకా మోగిస్తాం అని, సుజల స్రవంతి ద్వారా శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఎకరాకు గోదావరి జలాలు అందిస్తామని స్పష్టం చేశారు. విశాఖపట్నం కార్యనిర్వాహక రాజధాని కాబోతున్న తరుణంలో శృంగ వరపుకోట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఎక్కువ ఉంటుందన్నారు. అలాగే శృంగవరపుకోట అసెంబ్లీ అభ్యర్థి గెలుపే జగన్మోహన్ రెడ్డి గెలుపని గుర్తు చేశారు. శృంగవరపుకోట నియోజకవర్గంలో గెలిచిన పార్టీయే ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉన్నాం. ఇక ముందు కూడా ఉంటామని హామీ ఇచ్చారు.

గెలుపుకై సమిష్టిగా కలిసి పనిచేయండి..

నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి గెలుపునకు అందరూ సమష్టిగా పని చేయాలని ఆదేశించారు. జగన్మోహన్ రెడ్డిని ముందుండి నడిపించే సైన్యం బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులేనని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క ఓటు మనకు కీలకం, పథకాల లబ్దిపొందిన ప్రతి ఒక్కరూ మనల్ని ఆశీర్వదించటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మ్యానిఫెస్టోలో అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. ఈ వారం రోజులు మీరు సైనికుల్లా పనిచేయాలి. విశాఖపట్నం కార్యనిర్వాహక రాజదాని అయితేనే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. శృంగవరపుకోట ఎమ్మెల్యే, విశాఖపట్నం ఎమ్ పి అభ్యర్థులను గెలిపించి మన నియోజకవర్గ సత్తాని చాటుదాం. మన స్టార్ క్యాంపెయినర్లు సామాన్యులే అన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళండి ఈ అయిదేళ్ళలో జరిగిన మేలు వివరించండి, రాబోయే ఐదేళ్లలో ఏమి చేస్తామో వివరించాలని చెప్పారు.

- ప్రతిపక్ష పార్టీల కుయుక్తులను తిప్పికొట్టండి..

చంద్రబాబు మ్యానిఫెస్టోలో ఉన్న మాయలు, ఉత్తుత్తి ఎన్నికల హామీలను జనం నమ్మే స్థితిలో లేరు. ప్రతిపక్ష పార్టీల కుయుక్తులను తిప్పి కొట్టాలని బూత్ కన్వీనర్లు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

పార్టీ అభ్యర్థుల గెలుపునకు సహకరించాలి:ఎమ్మెల్యే కడుబండి

ఇంకా ఎన్నికలకు కేవలం 10రోజుల సమయం మాత్రమే ఉందని, అందరూ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి గెలుపునకు సహకరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు కోరారు. ప్రచారానికి కొద్దిరోజులు మిగిలి ఉన్నందున గ్రామాల్లో ప్రచారం విస్తృతం చేయాలన్నారు. తాను కూడా ఇంకా మిగిలిపోయిన గ్రామాల్లో ప్రచారం పూర్తి చేసేందుకు కృషిచేస్తానని స్పష్టం చేశారు. బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, గ్రామస్థాయి నాయకులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ మధు, నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్ కుమార్, రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, జిసిసి చైర్మన్ శోభా స్వాతిరాణి, డిసిసిబి చైర్మన్ వేచలపు చిన రామునాయుడు మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి, ఎంపీపీలు గేదెల శ్రీనివాసరావు, నీలంశెట్టి గోపమ్మ, దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీలు ఎం. వెంకటలక్ష్మి, తూర్పాటి వరలక్ష్మి, గొర్లె సరయు, నెక్కల శ్రీదేవి, శానాపతి అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, ఒబ్బిన నాయుడు, గుమ్మడి సత్యనారాయణ, ముమ్ములూరి జగన్నాథం, గొర్లె రవికుమార్, పంచాయితీ రాజ్ జోనల్ చైర్మన్ మెరపల సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు కర్రి శ్రీనివాసరావు, ఆవాల శ్యామల, శ్రీను రాజు, పినిశెట్టి వెంకటరమణ, అడపా ఈశ్వరరావు, గేదెల వెంకటరావు, స్టేట్ డైరెక్టర్లు వాకాడ రాంబాబు, గుమ్మడి స్వాతి రత్నం, దమ్ము రమణ, సాయిలక్ష్మి, సీనియర్ నాయకులు గొరపల్లి శివ, మేలాస్త్రి అప్పారావు, రెహమాన్, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, పాండ్రంకి సంజీవి, డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి, లెంక రామన్న పాత్రుడు, పి ఎస్ ఎన్ పాత్రుడు, తిరుమలరాజు సాంబరాజు, పల్లా భీష్మ, కేతా వీరన్న, కాకర్లపూడి సూరిబాబు రాజు, ధర్మవరం సర్పంచ్ సన్యాసయ్య, కొట్యాడ శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, నాయకులు, గృహ సారధులు, బూత్ కన్వీనర్లు, బూత్ లెవెల్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.